# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 505 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.02 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4








నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## గ్రామీన భారతాన్ని మనం మార్చలేమా

నివాస్ న్యూస్ ప్రతినిధి

పాతకాలపు వ్యవసాయ విదానాలను ఆటు ఈటు తిప్పుతు ఇంకాఎన్నాళ్ళ ఆ పాత కాలపు వ్యవసాయ చట్టాలు. ఇకనైనా మీరు మారండి పాలకులారా. ఈ నూతన గవర్నమెంటు అయున కొంత కాలాతీతమైనను ఒక సమగ్రమైనా నూతన వ్యవసాయ విదానాన్ని నూతన అధికారులతొ నూతనంగా దేశానికే ఆదర్శంగా తయారు చేయండి కొంత కాలము ఆలస్యము అయున పర్వలేదు కాని దేశం గర్వించే విదంగా ప్రపంచ అనుసరించే విదంగా మీ యెక్క ఆలోచనలతో మి ఆద్వర్యంలొ ఇక నైనా తయారు చేయండి ముఖ్యమంత్రి గారు

1.సమగ్రమైనా వ్యవసాయ విధానం

రైతు సమాఖ్యులు

ప్రతి భూమికి భూఆదార్

ప్రతి గ్రామనికి సమీకృత సంతులిత

పంటల విదానం తయారీ అమలు

ప్రతి గ్రామనికి పంట సేకరన సంఘాలు

ప్రతి గ్రామనికి ఒక గిడ్డగి,శీతల గిడ్డగి

నవరత్నాల లాగా నవధాన్యాల సేకరన పంపిణీ మరియు ఆరోగ్య రక్షా కార్డ్

ప్రతి గ్రామీనా దుకాణం ద్వరా సన్న బియ్యం , నవధాన్యాల, ఇతరాలు.

దేశీయ కార్పోరేట్ కంపెనీలతో సరుకు కొనుగోలు మరియు మన సరుకులు వారు కొనే విధంగా నూతన పద్దతులలొ అమ్మకం- కొనుగోలు ఒప్పందాలను చేసుకొని ప్రతి ఇంటికి కావలసిన ప్రతి వస్తువు అతి తక్కువ దరకు లాబా పెక్ష లేకుండా పంపిణీ చేయుటప్రతి భూమి మెక్క భూసార పరీక్షా ఫలీతాల అనంతరం ఏ పంట పండించాలొ ఏఎ ఏరువుల ,పురుగు మందులు వేయాలి మరియు వాటిని ఈ సంవత్సరం నుండి ఏవిదంగా తగ్గించాలీమరయు ఆ పురుగు మందులను పూర్తిగ అపి క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి గ్రామ గ్రామాన ప్రతి రైతు ప్రకృతివ్యవసాయం. వైపు మళ్లీంచాలి ప్రతి గ్రామంలోని ప్రతీ భూమిని ఒక యూనిట్ గా తీసుకొని దానికి ఒక ఆదార్ ఇడీని ఇలాగ %ఙ్మా/+త్/జూవఝ/ఎవఅఱ/ జూంతీ/549ఝ/ 2.45/ఎశ్రీఝ%/. ఈ విదంగా చేసి రైతుకు-విత్తనకంపెనీలకు- ఏరువులు, పురుగు మందుల కంపెనీలు- కార్పొరేట్ కంపెనీలు- ప్రభుత్వం కలిసి ఒక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి విత్తనాల కోనుగోలు నుండి పండిన పంట అమ్మకం వరకు మరియు అది వినీయెగ దారుడికి ఇంటికి చేరే వరకు అత్యంత పటిష్ట మైనా ప్రణాళికతొ నూతన విదానంతొ నూతన పద్దతులను అవలంబించి నూతన శకానికి నాంధి పలుకుదాం అందరం కలిసి కట్టుగా రైతు జీవితాన్ని బంగారం చేద్దాం రండి కదలండి కలిసి కట్టుగా. పురుగు మందులు వాడని పంటలను మాత్రమే పండించి,ఆరోగ్య దేశాన్ని పునర్ నిర్మాణం చేద్దాం మన భావి తరాల కోసం అయున. దయచేసి నా మనవిని హృదయంతో అలోచన చేయండి. విజ్ఞులైనా అదికార ప్రజా ప్రతినిదులారా ఇది కెవలం నాలాంటి సాదారన



పౌరుడి కల మరియు ఆలొచనే మరి మీ లొని పెద్ద పెద్ద ఆధికారులు , నాయకులు ఒక్క సారి ఆలోచన చేస్తే నా కన్న పెద్ద పెద్ద విషయాలను ఆవిష్కరణ చేయగలరు ఇక టైమ్ లేదు మిత్రులారా కదలండి కలిని ముందుకు సాగుదాం అవినీతి లేని నవ సమాజాన్ని నిర్మాణం చేద్దాం రైతే రాజు అనే కలను ఇకనైనా నిజాయితీగా నిజం చేద్దాం

## విద్యార్థుల పరిశోధన నాణ్యతకు అన్యాయం

### భారత్ వెనుకబాటుకు విధి విధానాలే కారణం : చుంచు కుమార్, రీసెర్చ్ స్కాలర్

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1

భారత దేశం జ్ఞానానికి కోయిలి బాటలో పుట్టిన భూమి. కానీ ఇప్పటి పరిశోధనా పరిస్థితి మన ఆశలకు తగ్గట్లే లేనట్లుంది. సంవత్సరానికి ప్రసారం అయ్యే పీహెచ్డీల సంఖ్య లో కొంత వృద్ధి ఉన్నప్పటికీ, నాణ్యతలో తక్కువబాటు చక్కగా కనిపిస్తోంది. ఈ పరిస్థితికి కారణమయ్యే అంశాలు, వాటికి తక్షణ పరిష్కార సూచనలు ఇక్కడ సులభమైన బాషలో చెప్పబడ్డాయి.

పరిశోధనలో భారత్ వెనుకబడటానికి ముఖ్య కారణాలు

1. నాణ్యత కన్నా పరిమాణాన్ని ప్రాధాన్యం ఇవ్వడం

కొన్ని విశ్వవిద్యాలయాలు పీహెచ్డీని 'డిగ్రీ'గా మాత్రమే చూస్తున్నాయి. ఫీజు చెల్లించి, తక్షణంలో కొన్ని పత్రాలు ప్రచురించి, డిగ్రీ ఇవ్వడం ఇలాంటిదే జరుగుతోంది. అందుచేత పరిశోధనలో నిజమైన మేళవింపు, అవగాహన తగ్గిపోతోంది.

2. పర్యవేక్షణలో లోపం

గైడ్లు లేదా పర్యవేక్షకుల సామర్థ్యం సరిగా లేకపోవడం, వరుసగా శిక్షణా వనరులా లేకపోవడం వలన విద్యార్థులకు సరైన దిశా నిర్దేశం రావడం లేదు. పరిశోధనకు మార్గనిర్దేశకులే అత్యంత బాధ్యత వహిస్తారు ౦ ఆ బాధ్యత నీరసమైంది.

3. నకిలీ పీహెచ్డీలు, పతరిగజల జర్నల్స్

కొంతమంది ప్రైవేట్ సంస్థలు, చరమపరిస్థితుల్లో, పీహెచ్డీలను వ్యాపారంగా మార్చి, నకిలీ లేదా లో-క్వాలిటీ జర్నల్స్ ద్వారా డిగ్రీలు కల్పిస్తున్నారు. ఇది సంపూర్ణ విద్యా నాణ్యతను దెబ్బతీస్తుంది.

4. వనరుల, మౌలిక సదుపాయాల లోటు

లాబ్లు, గ్రంథాలయ వనరులు, పరిశోధన ఫండ్స్ లేమి ఉన్నప్పుడే సృజనాత్మక పరిశోధన చేయడం కష్టం. కేంద్రం మరియు సంస్థలు వనరులను సమగ్రంగా అందించకపోవడం ప్రధాన కారణం.

5. సాంస్కృతిక సమస్యలు

కాపీ సంస్కృతి, మనోభావాల నిస్సంగ్యత, పాఠ్యఘటనలపై అధిక ఒత్తిడి వంటి అంశాలు విద్యార్థులలో నూతన ఆలోచనలకు అడ్డంగా నిలుస్తున్నాయి.

పరిష్కార సూచనలు (తక్షణం తీసుకునే చర్యలు)

1. నాణ్యత ఆడిట్ బోర్డులు: ప్రతి విశ్వవిద్యాలయంలో నాణ్యతను తనిఖీ చేసే స్వతంత్ర బోర్డులు ఉండాలి. నకిలీ పీహెచ్డీలకు యూజీసీ ఆందోళన్యతతో శాసన చర్యలు తీసుకోవాలి.

2. గైడ్ల శిక్షణ: పర్యవేక్షకులకు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణలు ఇవ్వాలిబీ వారిని వార్షికంగా మదింపులు చేయాలి.

3. వనరుల పారదర్శక పంపిణీ: పరిశోధన నిధుల వినియోగం పూర్తి పారదర్శకంగా ఉండాలిబీ సమాన అవకాశాల పునరావరణం ఉండాలి.

4. ప్రాక్టికల్-సెల్ఫ్-నిర్వహణ వనరులు: లాబ్లు, సాధనాలు, ఎకాడెమిక్ సపోర్ట్ ౦ ఇవి యూనివర్శిటీల్లో అందుబాటులో ఉండాలి.

5. స్థానిక భాషల్లో పరిశోధన ప్రోత్సాహం: ప్రాంతీయ భాషల్లో విలువైన పరిశోధన చేయించడం ద్వారా భారతీయ పరిజ్ఞానాన్ని ప్రపంచానికి తీసుకెళ్లవచ్చు.



6. సామాజిక ప్రయోజనానికి దృష్టి: పరిశోధనలు సమాజానికి, వ్యవసాయానికి, ఆరోగ్య రంగానికి తీవ్ర ప్రభావం చూపే విధంగా ప్రాధాన్యమివ్వాలి.

ఎందుకు ఇది తక్షణ అవసరం?

పరిశోధన కేవలం పట్టా కోసం కాదు ౦ అది ప్రజల జీవన ప్రమాణాలను మార్చే శక్తి. యూనివర్సిటీలు, పాలకులు, విధాన నిర్ణాయకులు ఒకచోటికి వచ్చి విద్యార్థులకు అవసరమైన వనరులను, పర్యవేక్షణను, నైతిక బాధ్యతను అందించకపోతే, భారతదేశం నిజమైన సాంకేతిక-అభివృద్ధి అవకాశాలను కోల్పోతుంది. చుంచు కుమార్ అభిప్రాయం: "పరిశోధన అనేది పట్టా కాదు ౦ అది ప్రాణం. నాణ్యతకు న్యాయం చేయకపోతే, భవిష్యత్-భారత్ తారలలో అంధకారం వచ్చేయొచ్చు."

## మొంథా తుపాను రక్షణ చర్యల్లో టీమ్ స్పిరిట్.. టీమ్ వర్క్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : మొంథా తుపానును టీమ్ స్పిరిట్తో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. భవిష్యత్లో ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో 137 మంది మొంథా తుఫాను ఫైటర్లకు సిఎం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను నష్టాన్ని తగ్గించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ అనుభవాన్ని మున్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్గా రూపొందించాలని అన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నందనే తుపాను నష్టాన్ని తగ్గించామని చెప్పారు. రాష్ట్రంలో రాయలసీమకు కరువు, కోస్తాంధ్రకు తుపాను సమస్యలు ఉన్నాయని తెలిపారు. సమర్థనీటి నిర్వహణ, ప్రాజెక్టుల నిర్మాణంతో కరువు లేకుండా చేశామని పేర్కొన్నారు. గతంలో హరికేన్ వచ్చిన సమయంలో ఉభయగోదావరి జిల్లాల్లో పదిరోజుల్లో సాధారణ పరిస్థితి తీసుకొచ్చామని చెప్పారు. ఈసారి మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు అనుభవం ఉన్న అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. వారికి టెక్నాలజీ సపోర్టు ఇచ్చామని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మోడల్స్ ద్వారా తుపానును సమర్థవంతంగా ఎదుర్కొన్నామని వివరించారు. డ్రోన్ సాయంతో బాధితులను గుర్తించి వరదలో కొట్టుకుపోతున్న వారిని కాపాడినట్లు తెలిపారు. 602 డ్రోన్లు ముందుగానే సిద్ధం చేసుకున్నామని, ఎస్పిఓ తయారు చేయించి శాటిలైట్లు, డ్రోన్లు, సిసిటివి కెమెరాల ద్వారా ఫ్లడ్ మేనేజ్మెంట్ చేసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి అలెర్టులు పంపించామని చెప్పారు. ముందస్తు జాగ్రత్తగా కాలువల పూడికలు, అడ్డంకులు తొలగించామని వివరించారు. సిఎస్ నుండి గ్రామస్థాయి వరకూ అందరూ సమన్వయంతో పనిచేశారని సిఎం




పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో సమర్థవంతంగా పనిచేసిన వారిని గుర్తించి అభినందనలు తెలిపామని, ఇది వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలోనూ మైకుల ద్వారా ప్రచారం చేశామని, త్వరలో రాజధాని నుండే గ్రామస్థాయి వరకూ హెచ్చరికల వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు.










# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# బోరుబండ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న

## కురవి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురవి నవంబర్01(నివాస్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం బోరుబండ డివిజన్ లో ఇంటిటి ప్రచారం నిర్వహిస్తున్న కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి అవిరె మోహన్ రావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కొర్ని అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల్లో కంప్యూటర్ నైపుణ్యాలు పెంపొందించాలి : ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్ అశోక్





**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాచలం, నవంబర్ 1: గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని ఐటిడిఏ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ సూచించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు శనివారం ఐటిడిఏ పిఎంఆర్‌సి భవనంలో మైండ్స్ స్పార్క్ బృందం ఆధ్వర్యంలో హెచ్‌ఎంలకు ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, కోఆర్డినేటర్ ఉమామహేష్, భీమ్రావు పాల్గొన్నారు. అశోక్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఆన్లైన్ విద్యకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో గిరిజన విద్యార్థులు కంప్యూటర్ థింకింగ్, డిజిటల్ నాలెడ్జి సబ్జెక్టులలో దిట్ట కావాలని పేర్కొన్నారు. హెచ్‌ఎంలు ఉపాధ్యాయులతో కలిసి ప్రతి రోజు ఒక గంట కంప్యూటర్ బోధన తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓలు రమేష్, రాములు, జీసీడీఓ అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పర్యవేక్షకురాలు ప్రమీలభాయి, ఐసిటి ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారానికి సమన్వయం అవసరం : ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

## స్పెషల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి






**నివాస్ న్యూస్ కొత్తగూడెం ( భద్రాద్రి ప్రతినిధి హేమశ్రీ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు,కోర్ట్ డ్యూటీ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరగడం కన్నా పరస్పర రాజీ ఉత్తమమని తెలిపారు. క్రిమినల్ కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకొని కన్విక్షన్ రేటు పెంచేలా ప్రయత్నించాలి అని ఎస్పీ గారు సూచించారు. కేసుల పురోగతిని తరచుగా పరిశీలిస్తూ భాదితులకు న్యాయం చేకూర్చడమే పోలీసుల ప్రధాన బాధ్యతగా భావించాలని అన్నారు. కేసుల పరిష్కారం విషయంలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు చంద్రభాను,రెహమాన్,సతీష్ కుమార్,రవీందర్ రెడ్డి, మల్లయ్య స్వామి,సీఐలు, ఎస్సైలు,కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# ఫోరెన్సిక్ సైన్స్‌పై న్యాయవాదులకు అవగాహన తప్పనిసరి:జిల్లా న్యాయమూర్తి పి.వసంత్




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం అనేది కీలకపాత్ర పోషిస్తుందని,న్యాయవాదులు దానిపై పక్కా అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి పి.వసంత్ తెలిపారు.శనివారం జిల్లా న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) ఆధ్వర్యంలో కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రో-బ్లాక్ డైరెక్టర్ మోహన్ ఎర్రగోళ్ల మాట్లాడుతూ..భారత సాక్ష్య చట్టంలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ,నేటి రోజుల్లో ఫోరెన్సిక్ పరిశోధనల అవసరం మరింత పెరిగిందని తెలిపారు.న్యాయవాదులు ఈరంగంలో నేర్చుకోవాల్సిన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ పాలిగ్రఫీ టెస్ట్,ఫింగర్ ప్రింట్ అనాలసిస్,నార్కో అనాలిసిస్, హ్యాండ్ రైటింగ్ అనాలసిస్, సంతకం ధృవీకరణ వంటి అంశాల్లో పూర్తి సవివరమైన అవగాహన కల్పించారు.

ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత,న్యాయ మూర్తులు ఎం.రాజేందర్, కె.కిరణ్‌కుమార్,శ్రీమతి కె.కవిత,కె.సాయిశ్రీ,స్పెషల్ జ్యుడిషియల్ సెంకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు తదితరులు హాజరయ్యారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్లు జే.గోపికృష్ణ, సుంకర భానుప్రియ,సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి,జే.శివరామ్ ప్రసాద్,విజయ్ భాస్కర్ రెడ్డి,పి.నాగేశ్వరరావు,గంట వీరభద్రం,కిలారు పురుషోత్తం, గాజుల రామమూర్తి, బి.చిరంజీవి,నల్లమల ప్రతిభ,లక్ష్మీ సరిత,కాసాని రమేశ్,సహానజు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా అడపాల మహాలక్ష్మి,యెర్రా కామేష్, సాధిక్ పాషా,ఎర్రపాటి కృష్ణ,మారపాక రమేష్,అంబటి రమేష్,దొడ్డా సామంత్,మేకల దేవేందర్,పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్,వడ్లకొండ హరిప్రసాద్,ఇందిరా ప్రియదర్శిని,బేబీ షామిలి,దారావత్ రాధాకృష్ణ, యాస యుగేందర్ తదితర న్యాయవాదులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కురవి మండల కేంద్రంలోని “బిక్షాటన” చేసిన ఎస్ఎఫ్ఐ కురవి మండల నాయకత్వం. ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు.







**కురవి నవంబర్01(నివాస్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క గారు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొరివి మండల కేంద్రంలోని “బిక్షాటన” చేసిన ఎస్ఎఫ్ఐ కురవి మండల నాయకత్వం. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ పేద, మధ్యతరగతి విద్యార్థుల పైన లేకపాయే.. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ విడుదల చేయకపోతే ఇప్పటివరకు ఎస్ఎఫ్ఐ ట్రైలర్ మాత్రమే చూశారు., భవిష్యత్తులో అసలైన సినిమా చూపిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చదువుకోడానికి డబ్బులు లేకనే ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు అయినటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే నేడు విద్యార్థులు ఏ విధంగా చదువుకుంటారని మండిపడ్డారు. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయబోతే భవిష్యత్తు విద్యార్థి ఉద్యమం ఉదృతంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ నాయకులు గణేష్, వాసు, విజయ్, ఉదయ్, నరేష్, అభిషేక్, లావణ్య, అనూష, త్రివేణి, సంజన, మనీషా, యాకుబ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం ముగింపు జీవితం కాదు...కర్తవ్యమే నిజమైన గౌరవం : ఐటిడిఏ ఈఈ మధుకర్





**నివాస్ న్యూస్ భద్రాచలం**

(జిల్లా ప్రతినిధి హేమశ్రీ)ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అయినప్పటికీ అది జీవితానికి ముగింపు కాదని, తాను చేసిన సేవలకు గౌరవ సూచకమైన దశ అని ఐటిడిఏ ఈఈ (ట్రైబల్ వెల్ఫేర్) మధుకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన నునావత్ లక్ష్మణ్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ తో పాటు ఈఈ మధుకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఈ మధుకర్ మాట్లాడుతూ.. 1985లో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరిన లక్ష్మణ్ గారు 41 సంవత్సరాల పాటు కర్తవ్యనిబద్ధతతో సేవలందించారు. ఉద్యోగం అనేది ఎవరికీ శాశ్వతం కాదు. ఉద్యోగం చేసినన్ని రోజులు ప్రజల, అధికారుల మన్ననలు పొందే విధంగా కృషి చేయడం ద్వారా మాత్రమే ఆ ఉద్యోగ జీవితం సార్థకమవుతుంది. రిటైర్మెంట్ తరువాత కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని,అలాగే సహ ఉద్యోగులకు అవసరమైతే తన సహాయం అందించాలని కోరుకుంటున్నాను,” అని ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన నునావత్ లక్ష్మణ్..మాట్లాడుతూ...1985 లో భద్రాచలం ఐటిడిఏలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు ప్రారంభించి 41 సంవత్సరాల పాటు నిబద్ధతతో సేవలు అందించాను. ఈ కాలంలో నాకు సహకరించిన అధికారులు, సహోద్యోగులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. భవిష్యత్తులో సహోద్యోగులకు ఉద్యోగ పరమైన ఏవైనా సమస్యలు ఎదురైతే తప్పకుండా సహాయం అందిస్తాను,” అని తెలిపారు. తరువాత అధికారులు మరియు సిబ్బంది నునావత్ లక్ష్మణ్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈ హరీష్, డీఏఓ శంకరాచార్యులు, పర్యవేక్షకుడు వెంకటస్వామి, హెచ్‌డీ ముత్తన్న, ఖమ్మం సూపరింటెండెంట్ మహేష్ కుమార్,ఈఈ కార్యాలయ సిబ్బంది భవాని, వెంకన్న మరియు ఐటిడిఏ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాశీబుగ్గకు బయల్దేరిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

నవంబర్ 1 భోపాల్ పర్యటన రద్దు చేసుకున్న కేంద్రమంత్రి రామ్మోహన్. ఇప్పటికే గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశం.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన రామ్మోహన్ నాయుడు.






# విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. షి టీమ్ పోలీసులు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం రోజు కృష్ణ మండలం, హిందూపూర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్ 100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, కవిత లు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే తమకు తెలిసిన వాళ్ళు గా, సొంతంగా ఉండి అమ్మాయిలను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు:.నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్



టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.

## జేఈఈ మెయిన్స్ రాసే ముస్లింలు ఈడబ్ల్యూఎస్ కోటాను సద్వినియోగం చేసుకోవాలి




నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: జనవరి –2026లో జరగనున్న జేఈఈ మెయిన్స్ కు హాజరయ్యే ముస్లిం విద్యార్థులందరూ ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యండీ. యాకూబ్ పాషా శనివారం నాడు ఒక ప్రకటన లో తెలిపారు. జేఈఈ మెయిన్స్ పరీక్షల దరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్ విడుదల అయినందున ఈడబ్ల్యూఎస్ కోటా లో దరఖాస్తు చేసుకున్నట్లైతే 10 శాతం రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందని, కావున ముస్లిం విద్యార్ధులు తమ సమీప మీ–సేవ కేంద్రంలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్ కొరకు ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు.జేఈఈ మేయిన్స్ కు దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 27 వరకు ఉన్నందున విధ్యార్ధులు వెంటనే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఈ– సేవా కేంద్రాలలో పొందాలన్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ పొందే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8520860785 నంబరు ను సంప్రదించాలని కోరారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారిగా (డి ఎస్ ఓ) బి.సంపత్ కుమార్ నియామకం

### శుభాకాంక్షలు తెలిపిన... ఏ టి ఈ సి రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్,జిల్లా అధ్యక్షులు బాలు నాయక్







PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER
BHADRADRI KOTHAGUDEM
PRESENT:: SMT. B NAGALAXMI., M.Sc. B.Ed.,

Rc. No. 3170/B2/SS/DEO/2025 Dated.21.10.2025

Sub:-School Education Department – TSS - Bhadradri Kothagudem – DSO - Sri.B. Samapath Kumar., SA(Phy_Sci), ZPHS Kakarla, Julurupadu Mandal, Bhadradri Kothagudem district was appointed as District Science Officer, Bhadradri Kothagudem district - Orders – Issued – Reg.

Ref:- 1. Retirement of Sri.S. Chalapathiraju, SA(BS), ZPHS Chathakonda existing DSO, Bhadradri Kothagudem.
2. Proceedings of the State Project Director, TSS, Hyderabad Rc.No.604/Sci/SCERT-TS/2017., Dated: 06/06/2023
3. Applications submitted by the Teachers
4. Note orders of the Collector & District Magistrate, Bhadradri Kothagudem

-: @@@ :-

With reference 1st to the above subject cited, Sri.S. Chalapathi Raju., SA(BS), ZPHS Chathakonda, Laxmidevipally Mandal was discharged his duties as District Science Officer (DSO), Bhadradri Kothagudem district, and he was retired on 30/06/2025 on attaining the age

**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు..జూలూరుపాడు మండలం జెడ్పీ హెచ్.ఎస్. కాకర్లలో ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి. సంపత్ కుమార్ ను జిల్లా సైన్స్ అధికారిగా జిల్లా విద్యాశాఖాధికారిణి బి.నాగ లక్ష్మి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎటిఈసీ రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్, జిల్లా అధ్యక్షులు మాళోత్ బాలు నాయక్ ఆయనను అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సైన్స్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సత్యనారాయణ కాలనీలో వైన్స్ యత్నం - స్థానికుల తీవ్ర ఆందోళన






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం, నవంబర్ 1 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో నూతనంగా వైన్స్ షాప్ ఏర్పాటు చేయాలనే యత్నాలు స్థానికుల తీవ్ర ఆగ్రహానికి దారి తీశాయి. ఇది పూర్తిగా రెసిడెన్షియల్ జోన్ కావడంతో మద్యం దుకాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతిఇవ్వకూడదని శనివారం ఉదయం కాలనీ వాసులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. యజమానుల స్థల పరిశీలనకు స్థానికుల అడ్డుకట్టు శనివారం ఉదయం వైన్స్ యజమానులు ప్రతిపాదిత స్థలానికి వచ్చి పరిశీలన చేస్తుండగా, విషయం తెలుసుకున్న సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఇతర నివాసులు భారీ సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. వైన్స్ ఏర్పాటు ప్రయత్నాన్ని అడ్డుకుని, నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. "కాలనీ ప్రశాంతతకు భంగం" "ఇది కుటుంబాలు నివసించే ప్రాంతం. ఇక్కడ వైన్స్ ఏర్పాటుతో భద్రత సమస్యలు పెరుగుతాయి. ముఖ్యంగా మహిళలు, బాలికలకు ఇబ్బందులు తలెత్తుతాయి. యువతలో వ్యసనాలు పెరిగే ప్రమాదంఉంది" అని కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు."నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు స్థానం లేదు" అంటూ నినాదాలు హోరెత్తించారు. అధికారులకు వినతిపత్రం ఈ నేపథ్యంలో, నాగారం మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించిన నివాసులు ం వైన్స్ అనుమతి మంజూరు చేస్తే పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. పరిశీలన తర్వాత నిర్ణయం: అధికారులు స్థానికుల అభ్యర్థన కు స్పందించిన అధికారులు, నియమావళిని పరిశీలించి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయితే, తమ డిమాండ్ అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని కాలనీ ప్రజలు స్పష్టం చేశారు.

## మానవత్వాన్ని చాటుకున్న పుడమి ఫౌండేషన్.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కచ్వార్ టోల్ గేట్ దగ్గర మతిస్థిమితం లేని వ్యక్తి చాలా రోజుల నుండి అక్కడే ఉంటూ కనిపించడం జరిగింది. ఆ వ్యక్తి జుట్టు పెరిగిపోవడంతో పాటు సరైన బట్టలు లేకపోవడం, అశుభ్రంగా ఉండడం చూసి పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు ఆధ్వర్యంలో ఆ వ్యక్తిని శుభ్రపరచి కొత్త బట్టలు తొడిగించడం జరిగింది. ఈ వ్యక్తిని హైదరాబాదులోని ఆశ్రమాలలో చేర్పిద్దామని ప్రయత్నం చేసినప్పటికీ వారిని సంప్రదించగా ఆశ్రమాలన్నీ ఎక్కువ సంఖ్యలో ఇలాంటి వారు ఉన్నారని తెలిసింది.... కావున ఆశ్రమాలలో చేర్పించలేకపోయాం.. పుడమి ఫౌండేషన్ మా శక్తి మేరకు మానవ సేవలో ఉంటామని తెలియజేస్తున్నాము. ఇలాంటి వారి పట్ల ఉదార భావంతో వ్యవహరించి సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నాము... ఈ కార్యక్రమంలో పుడమి ఫౌండేషన్ చెర్మన్ జె వెంకటపతి రాజు, సభ్యులు.యం.వెంకటేష్ బాబు, కె.సురేష్, కె.లక్ష్మణ్, జె.నాగరాజు, జె.రమేష్ , జె.తరుణ్ కె. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

మర్యాదపూర్వకంగా కలిసింది. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ సంస్థల సహకారంతో అమలవుతున్న ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణలో పెట్టుబడులను విస్తరించాలని ఫ్రెంచ్ ప్రతినిధి బృందాన్ని ఆహ్వానించారు. హైదరాబాద్ నగరంలోని ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని బలోపేతం చేయడం ద్వారా ఇరుపక్షాల మధ్య మరింత సన్నిహిత సహకారం కొనసాగించవచ్చని సూచించారు. సమావేశంలో అలయన్స్ ఫ్రాన్స్ హైదరాబాద్ డైరెక్టర్ మౌద్ మిక్వా , ఫ్రెంచ్ బ్యూరో అసిస్టెంట్ రోహిణి రెడ్డిపల్లి , ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరావతి మొంథా తుపానులో ఉత్తమ సేవలు కనబర్చిన వారికి అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

**అమరావతి నివాస్ న్యూస్**

నవంబర్ 1 రియల్‌టైమ్ డేటా కలెక్ట్ చేస్తున్నాం.. ఏఐ మాడ్యూల్ తయారుచేసి ముందుకెళ్లాలను కుంటున్నాం. 1996–97లో హరికేన్ వచ్చింది.. ఉభయ గోదావరి అతలాకుతలమైంది. పది రోజుల్లో సాధారణ స్థితికి తీసుకురాగలిగాం.. యంత్రాంగమంతా అక్కడికే తరలించి సాధారణ స్థితికి తెచ్చాం. ఈసారి కూడా ముందస్తు చర్యలు తీసుకున్నాం.. ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చేశాం. కావలిలో అత్యధిక వర్షపాతం నమోదైంది.. తెలంగాణలోని వరంగల్‌లో 42 సెం.మీ వర్షపాతంనమోదైంది.పర్చూరు వాగులో



కొట్టుకుపోతున్న వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించి కాపాడుకున్నాం. ప్రార్థనా మందిరం చుట్టూ వరద నీరు వస్తే గుర్తించి 15 మందిని కాపాడగలిగాం. తుపానుపై సమాచారాన్ని ముందుగానే ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించాం : ముఖ్యమంత్రి చంద్రబాబు

## శనివారం రోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో సీఎం రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1**


రాత్రి 7గంటలకు బోరబండలో రోడ్ షో రాత్రి 8 గంటలకు ఎర్రగడ్డలో సీఎం రేవంత్ రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్న సీఎం రేవంత్

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై సుప్రీం కోర్టును మరో 8 వారలు గడువు కోరిన స్పీకర్

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 1 సుప్రీంకోర్టు విధించిన 3 నెలల గడువులో కేవలం నలుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను మాత్రమే విచారించిన స్పీకర్ మరో ఆరుగురు ఎమ్మెల్యేలను విచారించడానికి 8 వారలు గడువు కోరిన స్పీకర్ సుప్రీంకోర్టులో ఇంకా అడ్మిట్ అవ్వని స్పీకర్ పిటిషన్ మరోవైపు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి, 3 నెలల సమయం వృథా చేశారని ఆరోపించిన బీఆర్ఎస్ పార్టీ దానం నాగేందర్, కడియం శ్రీహరిలను విచారించకుండా కావాలని సాకులు చెప్తున్నారని.. అదనపు గడువు ఇవ్వకుండా, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్ పార్టీ.





## మాగనూర్ లో ఘనంగా మంత్రివర్యులు వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యకార, క్రీడ, డైరీ డెవలప్మెంట్ మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న ప్రతినిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడంలో ఆ భగవంతుడు వారికి సంపూర్ణమైన ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవున్ని కోరుతూ మాగనూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో పూజలు చేసిన అనంతరం మాగనూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో బ్రెడ్లు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈ ఎక్స ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు. శివరామరెడ్డి. ఈ ఎక్స్.సర్పంచ్ వాడ్యాట్ రవీందర్. ఈ ఎక్స్ ఎంపిటిసి నేరేడుగం మౌలాలి. ఉజ్జలి కృష్ణయ్య. వాడ్యాట్ రాములు. సాయిగన్నోల మారెప్ప. సర్పంచ్ రాజు. మేకలి రాజు. దండు బసవరాజ్. నరసింహారెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దండు ఆనంద్. టప్ప రమేష్. గడ్డం నరేష్ . కొల్పూరు రాము. దండు వంశీ. పుర్ర రవి. దండు దత్తు. బొంబాయి కృష్ణ.ఇడ్లూరు సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శుభాకాంక్షలు. తెలిపారు.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసింది.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి.సహాయ చర్యలపై ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది.ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఆలయంలో ఘటనపై విచారణ చేపడతాం.. ఆలయాల్లో క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి.రద్దీ ఉండే ఆలయాల్లో పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపులు పెట్టాలి : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## ఏపీలో భిక్షాటన నిషేధం జీవో జారీ చేసిన ప్రభుత్వం-నిజమైన నిరుపేద భిక్షాటకులకు-జీవన పునర్వాస ఆశ్రమాలు కల్పించాలి

### భిక్షాటన నిషేధం జీవో జారీ నిజమైతే!
### నిజమైన నిరుపేద భిక్షాటకులకు జీవన భృతికై పునర్వాస కేంద్రాలు కల్పించాలి!
### ప్రజా పక్ష నేత మెహర్ బాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి!

**నివాస్ న్యూస్:నవంబర్,2**


తిరువూరు ప్రతినిధిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు భిక్షాటన నివారణ (సవరణ) చట్టం- 2025- అధికారికంగా ప్రచురించినట్లు వెల్లడి. ఈ చట్టం అమలుతో ఇకపై ఏపీలో ఎక్కడ భిక్షాటన చేసినా. తీవ్రమైన నేరంగా పరిగణించున్నట్లు ఆరోపణలు. ఈ నెల 15.న చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేయగా 27.న ఏపీ గెజిట్‌లో చట్టం ప్రచురిత మైనట్లు. లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ గొట్టాపు ప్రతిభా దేవి సంతకంతో జీవో ఎంఎస్ నం.58.విడుదల చేసినట్లుగా సమాచారం ఈ చట్టాన్ని





సంక్షేమ,పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయనున్నాయి అని వెల్లడి. రాష్ట్రంలో పెరుగుతున్న భిక్షాటన ముసుగులో మాఫియా,కీలక పాత్ర వహిస్తున్న నేపథ్యంలోనే వ్యవస్థీకృత భిక్షాటనను పూర్తిగా నిర్మూలించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిజమైన బిక్షాటక నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఒకవేళ ప్రభుత్వం చట్టం ఈ సమాచారం నిజమైతే నిజమైన నిరుపేద భిక్షాటకులో రోడ్డును పడకుండా వారికి జీవనోదారం కోసం పునర్వాసాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ప్రజాపక్ష నేత,మెహర్ బాబా

## నా పాత మిత్రుడు '393' అంబాసిడర్‌తో




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

ముఖ్యమంత్రి చంద్రబాబు తాను మూడు దశాబ్దాల క్రితం ఉపయోగించిన అంబాసిడర్ కారును చూసి, దాంతో అనుబంధాన్ని గుర్తుచేసుకొన్నారు.

## ఇవాళ లండన్ పర్యటనకు వెళ్తున్న సీఎం చంద్రబాబు దంపతులు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

ఈనెల 4న లండన్?లో భువనేశ్వరికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు ప్రదానం. వ్యక్తిగత పర్యటన అనంతరం లండన్?లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో భేటీకానున్న సీఎం చంద్రబాబు. నవంబరు 6న లండన్ నుంచి తిరిగి అమరావతి చేరుకోనున్న సీఎం చంద్రబాబు.

## నేటి నుంచి జిల్లాలో పోలీస్ యాక్ట్ 30.అమలు : జిల్లా ఎస్పీ. డాక్టర్ వినీత్.



నివాస్ న్యూస్ ప్రతిని.నారాయణపేట జిల్లాలో శనివారం నుంచి పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటుందని ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రకటించారు. నవంబర్ 30 వరకు ఈ యాక్ట్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. పోలీసుల అనుమతులు లేకుండా రాజకీయ, కార్మిక, విద్యార్థి, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు నిరసనలు, ధర్నాలు, బహిరంగ సభలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టే వార్తలు వ్యాప్తి చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## శ్రీకాకుళం కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటనపై సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం. కాసేపట్లో ఘటనాస్థలికి మంత్రి అచ్చెన్నాయుడు. తొక్కిసలాట ఘటన కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి : ఎక్స్‌లో సీఎం చంద్రబాబు

## ఎక్కువ కష్టాలు, బాధలు రైతులకే : సిపిఐ రామకృష్ణ

తాడేపల్లి రూరల్ : తుపాను కారణంగా కుంచనపల్లి,ప్రాతూరులో దెబ్బతిన్న పంట పొలాలను సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను వల్ల గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లా, బాపట్ల జిల్లా ఉభయగోదావరి జిల్లాలో తీవ్రంగా రైతులు పంట నష్టపోయారని అన్నారు. వరి, మెట్ట పంటల నష్ట ఒకరకమైతే పండ్ల తోటలు, ఇతర కూరగాయల పంటలు దెబ్బతిని ఒక్కొక్క రైతు ఎకరాకు రూ.లక్షన్నర పైన నష్టపోతున్నారని అన్నారు. వరి, మెట్ట పంటల రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యాన పంటలు నష్టపోయిన వారికి పూర్తిగా పెట్టుబడి అంతా సహాయం చేయాలన్నారు. రాష్ట్రంలో అందరికంటే ఎక్కువ బాధలు, అప్పుల్లో ఉన్నవారు రైతులేనన్నారు. సత్యసాయి జయంతి అనే పేరుతో ఆరుగురు మంత్రులతో కమిటీ ఎందుకని ప్రశ్నించారు. రైతులకు జరిగిన నష్టంపై రెవెన్యూ మంత్రిని కలిసి విన్నవిస్తామన్నారు. పరిశీలనలో నాయకులు ఎం.నాగేశ్వరరావు, జె.అజరు కుమార్, జిల్లా కార్యదర్శి కె.మాల్యాద్రి, చిన్ని తిరుపతయ్య పాల్గొన్నారు.

## కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

ఏకాదశి రోజు తీవ్ర విషాదం నెలకొంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. బాధితులకు తక్షణ సహాయం చేయాలని ఆదేశించా : మంత్రి నారా లోకేష్

## కాశీబుగ్గ తొక్కిసలాటపై విచారణ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1**


శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత సమగ్ర విచారణకు ఆదేశించారు. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఇటు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష.. కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయానికి చేరుకున్నారు. బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## మక్తల్. బస్టాండ్ లో.ఫింగర్ ప్రింట్స్ డివైస్తో తనిఖీలు



నివాస్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్. మండల కేంద్రంలో.ముందస్తు నేరాల నియంత్రణ, ప్రజల ఆస్తి రక్షణ లక్ష్యంగా మక్తల్ పోలీసులు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో ఫింగర్ ప్రింట్స్ డివైస్తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మక్తల్ పోలీసులు మహేష్, శ్రీహరిలు అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. దొంగతనాల నివారణకు ఈ తనిఖీలు దోహదపడతాయని పోలీసులు పేర్కొన్నారు.

## తొక్కిసలాట ఘటన ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

దిల్లీ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో 9 మంది మృతి చెందడంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన కలచివేసిందన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేలు పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## 'కర్నూలు-విజయవాడ' ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ నడపాలి

కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నుంచి విజయవాడకు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలని సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్ డిమాండ్ చేశారు. కర్నూలు నుండి విజయవాడకు రైళ్లను నడపాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం కర్నూలు రైల్వే స్టేషన్ ఎదుట రెండ్రోజుల నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. నిరసన దీక్షలను గఫూర్ ప్రారంభించి మాట్లాడారు.

## ప్రత్యేక రాష్ట్రం కృషి-పోరాట యోధుడు-అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు!



**నివాస్ న్యూస్:నవంబర్,2 తిరువూరు ప్రతినిధి**

ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి నవంబర్ 1.వ తారీఖున ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు. తెలుగు వారి కోసం ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటానికి నాంది పలికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని, నేటి యువతకు ఆయన ఒక ఆదర్శం అని ఆయన జీవిత విశేషాలు గురించి యువతకు ప్రజలకు వివరించి ఈ సందర్భంగా ఆయనను స్మరించారు. ఈ కార్యక్రమంలోకూటమినాయకులు,ప్రజలు, పాల్గొన్నారు.

## నవంబర్ 3 నుంచి ప్రైవేట్ కాలేజీల నిరవధిక బంద్కు పిలుపునిచ్చిన తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 2వరకు నిర్ణయం తీసుకోకపోతే, ఈ నెల 3వ తేదీ (సోమవారం) నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్ పాటిస్తామని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య తెలిపింది. బంద్ సమయంలో ప్రభుత్వం ఎలాంటి పరీక్షలు నిర్వహించొద్దని స్పష్టం చేసింది.

బకాయిలపై గత 6 నెలలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపి, రూ.1200 కోట్లు అడిగితే, కేవలం రూ.300 కోట్లు ఇచ్చారని పేర్కొంది.

## నిజామాబాద్ జిల్లాలో కలకలంతల , చేయి నరికి మహిళ దారుణ హత్య తలలేని మొండెం తో కూడి నగ్నంగా మృతదేహంముమ్మర దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**నిజాంబాద్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 1**

నవీపేట మండలం ఫకీరాబాద్ శివారులో ఘటన తల, చేయి వేరుచేసి అతి కిరాతకంగా చంపిన దుండగులు నెల రోజుల వ్యవధిలో రెండో హత్యతో స్థానికుల్లో భయం వివరాల్లోకి వెళితే, దుండగులు మహిళను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఆమె తలను మొండెం నుంచి వేరు చేశారు. అంతేకాకుండా, ఒక చేయి, మరో చేతి వేళ్లను కూడా నరికివేశారు. మృతదేహం నగ్న స్థితిలో పడి ఉండటం చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాల కోసం గాలింపు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతురాలిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, నెల రోజుల వ్యవధిలోనే ఇదే ప్రాంతంలో ఇద్దరు మహిళలు హత్యకు గురికావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస ఘటనలతో తమ భద్రతపై భయం నెలకొందని వారు వాపోతున్నారు. నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

## మార్కెట్ రేటు ప్రకారమే పరిహారం ఇవ్వాలి

మేడికొండూరు : నడికుడి – గుంటూరు మార్గమధ్యలో నూతన రైల్వేలైను ఏర్పాటులో భాగంగా రైల్వే శాఖ చేపట్టే భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలని రైతుసంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజరుకుమార్, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని మందపాడు గ్రామంలో బాధిత రైతులతో శనివారం నిర్వహించిన సమావేశానికి సూర్యదేవర వెంకటేశ్వరావు అధ్యక్షత వహించారు. అజరుకుమార్, రామకృష్ణ మాట్లాడుతూ తరతరాలు నుండి ఉన్నకొద్దిపాటి భూములను నమ్ముకుని జీవిస్తున్నవారు ఆ భూమి కోల్పోవాల్సిన నేపథ్యంలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామంలో ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు పరిగణలో తీసుకొని, దానికి రెండున్నరెట్లు కలిపి పరిహారం ఇవ్వాల్సి ఉందని చెప్పారు. ఈ లెక్కన గ్రామంలో రూ.25 లక్షల రిజిస్ట్రేషన్ విలువ ఉన్న దృష్ట్యా పరిహారం రూ.60 లక్షలుపైనే ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఈ నిబంధనకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, గ్రామ సభే నిర్వహించకుండా మండల కేంద్రమైన మేడికొండూరులో సమావేశం పెట్టడం చట్టానికి విరుద్ధమని అన్నారు. రైతులకు తక్కువ పరిహారం ప్రకటిస్తూ భూములివ్వకుంటే బలవంతంగానైనా తీసుకోవాల్సివస్తుందని ఆర్‌డిఒ హెచ్చరికలు చేయడం



దారుణమని అన్నారు. భూసేకరణకు గ్రామంలో 70 శాతం మంది ఆమోదం ఉండాలని, ఇవేమీ లేకుండా భూములు తీసుకోవాలని చూస్తే పోరాటం తప్పదని అన్నారు. సిరిపురం గ్రామంలోని రైల్వే కింద భూములు కోల్పోతున్న పేదలందరికీ ప్రత్యేకంగా ఇళ్లు నిర్మించి ఆదుకోవాలని కోరారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్‌కు 3వ తేదీన విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ భూ పోరాట కమిటీని వేశారు. సమావేశంలో నర్రా మురళీకృష్ణ, కోట మహేష్, కనకమేడల సూర్యనారాయణ, వెదుళ్లపల్లి వీరాంజనేయులు, వి.రాంబాబు, సయ్యద్ ఇక్రియ పాల్గొన్నారు.

## హైదరాబాద్ జె ఎన్ టి యు హెచ్ హాస్టల్ గదిలో ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య



సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 1

మోతె (మం) పెద్దరాజు తండాకు చెందిన విద్యార్థి భానోతు రవీందర్ నాయక్ (21) బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న రవీందర్. విద్యార్థి ఆత్మహత్యపై అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు ఘటన యాజమాన్యమే బాధ్యత వహించాలంటూ మృతుడి బంధువుల ఆందోళన. కాలేజీ వద్ద ఉద్రిక్త పరిస్థితి,రంగంలోకి దిగిన పోలీసులు.

## పలాస నియోజకవర్గం శాసన సభ్యురాలు శిరీష అక్క కన్నీటి పర్యంతం



శ్రీకాకుళం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 1

పలాస కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయ తొక్కిసలాట ఘటనపై పలాస ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు.ఈ క్రమంలో ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు.

## పల్లగిరి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎంపీ కేశినేని శివనాద్-ప్రభుత్వ విప్-శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య!

నివాస్ న్యూస్:నవంబర్,2 నందిగామ ప్రతినిధి

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సందర్భంగా నందిగామ మండలం.పల్లగిరి గ్రామం సెంటర్ వద్ద శనివారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్.మరియు ప్రభుత్వ విప్,శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆంధ్రుల గర్వకారణం.ఆయన ప్రజా నాయకత్వం,సామాజిక న్యాయం పట్ల నిబద్ధతే తెలుగు దేశం పార్టీకి ప్రేరణ%ఎ%అని పేర్కొన్నారు. ఆయన కలల రాష్ట్రం నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ఆత్మగౌరవ భావన ప్రతి తెలుగు మనిషిలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన ఆలోచనలు,ప్రజల పట్ల ప్రేమ మాకు మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్,వివిధ హోదాల చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్,వివిధ హోదాల డైరెక్టర్లు,కూటమి నేతలు, గ్రామ ప్రజలు,తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించారు. పూలదండలు,





జయజయధ్వానాలతో కార్యక్రమ స్థలం ఉత్సాహంగా మారింది.

## ప్రచారమే ప్రాణం తీసిందా?



శ్రీకాకుళం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 1

శ్రీకాకుళంలోని తొక్కిసలాట ఘటన తర్వాత అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఆలయ నిర్మాణ ధర్మకర్త గతంలో తిరుమలకు వెళ్లినప్పుడు దర్శనం కాకపోవటంతో 12 ఎకరాల సొంత భూమిలో ఆలయాన్ని నిర్మించారు. చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం దర్శనాలు మే నుంచి ప్రారంభమయ్యాయి. దీంతో ఈ ఆలయం గురించి లో విస్తృత ప్రచారం జరిగింది. ప్రతిరోజు ఆలయానికి 1000 మంది భక్తులు వస్తుండగా నేడు దాదాపు 25వేల మంది వచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పవన్ కళ్యాణ్?

హైదరాబాద్ నివాస్ ఈనవంబర్ 1

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ బరిలో ఉండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఇక బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్నా యి. నవీన్ యాదవ్ విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి, ప్రచారంను షురూ చేయ గా.. ఇప్పటికే మంత్రులు గల్లీగల్లీ తిరుగుతున్నారు. మాగంటి సునీత గెలుపు బాధ్యతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన భుజస్కంధాలపై వేసుకొని ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ ప్రచారపర్వంలోకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం అడుగుపెట్టనున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు పొత్తులో ఉన్నాయి. ఆ మూడు పార్టీలతో ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతుం ది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీకి మద్దతు ఇచ్చాయి. దీంతో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ఆహ్వానించే యోచనలో తెలంగాణ బీజేపీ అగ్రనాయకత్వం ఉన్నట్లు సమాచారం. పార్టీ కీలక నేతల బృందాన్ని అమరావతి పంపించి ఇద్దరు అగ్రనేతలను ప్రచారానికి రమ్మని ఆహ్వానించాలా..? లేక.. పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, హోంశాఖ మంత్రి అమిత్ షాకు విషయం చెప్పి వారి ద్వారా ఎన్నికల ప్రచారంకు ఆహ్వానం అందించాలా అనే విషయంలో తెలంగాణ బీజేపీ నేతలు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో సెటిలర్ల ఓట్లు కీలకంగా ఉన్నాయి. ముఖ్యంగా సినీ పరిశ్రమకు చెందిన వారు గణనీయంగా ఉన్నారు. మూడు లక్షల మంది ఓటర్లలో సీమాంధ్ర ఓటర్లు లక్షన్నరకుపైగానే ఉన్నారని, ఇందులో కాపు సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ముస్లీం మైనార్టీ వర్గాల తరువాత అత్యధికంగా ఉన్నారని బీజేపీ అంచనా వేసింది. అంతేకాదు.. సినీరంగం ఓట్లు 30వేలు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు 25వేల మందికిపైగా ఉన్నారు. వారి ఓట్లను ఆకట్టు కోవాలంటే చంద్రబాబు, పవన్ ఇద్దరు అగ్రనేతలను ప్రచారానికి రప్పిస్తే జూబ్లీహిల్స్



ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ నేతలు ధీమాతో ఉన్నారు.

## అగ్నిప్రమాద కుటుంబాన్ని పరామర్శించిన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు





భద్రాచలం నివాస్ న్యూస్ నవంబర్ 1

దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం కనితి సమ్మయ్య పూరీలు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది, అట్టి అగ్ని ప్రమాద కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి రెడ్ క్రాస్ సొసైటీ నుండి వంట సామాగ్రిని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వ్యక్తిగతంగా 50 కేజీలు బియ్యం, 4వేలు నగదు, ఇవ్వడం జరిగింది. చరవాణి ద్వారా దుమ్ముగూడెం తహసీల్దార్ తో మాట్లాడి విపత్తు జరిగినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని అగ్ని ప్రమాద కుటుంబాలకు త్వరగా అందేలా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓ తో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి MD నవాబ్

## ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ



నర్సంపేట డివిజన్ నివాస్ న్యూస్ నవంబర్ 1

బలవన్మరణానికి పాల్పడిన ఘటన నర్సంపేట డివిజన్లో చోటుచేసుకుంది. ఖానాపురం, చెన్నారావుపేట మండలాల పరిధిలో ఎండీ. ఆసిఫ్ (57) స్పెషల్ బ్రాంచ్ (ఎస్బి) ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. నర్సంపేట పట్టణంలోని వల్లభ్ నగర్ లో నివాసం ఉంటున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా ఆసిఫ్ కుటుంబ కలహాలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం విధులకు సైతం హాజరై రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం గత రాత్రి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఇక ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందారు.

## సమత కళాశాల వద్ద ఉద్రిక్తత

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : విశాఖ ఎంవిపి కాలనీ సమత కళాశాల విద్యార్థి మృతిపై విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అధ్యాపకురాలి వేధింపుల కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు నిరసన చేపట్టారు. గేట్లు తోసుకుంటూ సాయితేజ కుటుంబ సభ్యులు, విద్యార్థులు ముందుకెళ్లడంతో ఆందోళన కారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పే వరకు కదిలేది లేదని రహదారిపై బైఠాయిం చారు. ఇదే సమయంలో సమతా కాలేజీ బిల్డింగ్‌పైకి ఎనిమిది మంది విద్యార్థులు ఎక్కారు. న్యాయం జరగకపోతే బిల్డింగ్‌పై నుండి దూకేస్తామని బెదిరించారు. బిల్డింగ్ పైకి ఎక్కిన వారిలో విద్యార్థి సాయి తల్లి న్యాయం జరిగింది కిందకు రారా.. అని కేకలు వేస్తూ కుప్పకూలిపోయారు. రోడ్డు మీద విద్యార్థి తల్లిదండ్రులు, బంధువు లు ఆందోళన చేపట్టారు. సాయితేజ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసి 24 గంటలు గడిచినా మహిళా అధ్యాపకురాలిని అరెస్ట్ చేయలేదని, యాజమాన్యం ఒత్తిడితో పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళా అధ్యాపకురాలిని ఇప్పటికే సస్పెండ్ చేశామని తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సాయితేజ మృతదేహాన్ని తీసుకునేందుకు కుటుంబీకులు నిరాకరించారు. అధ్యాపకురాలిని అరెస్టు చేసే వరకూ తీసుకోబోమంటూ స్పష్టంచేశారు.

## వెంకటేశ్వరస్వామికే భక్తుడి సవాల్

### దర్శనం దక్కలేదని ఆ కొండనే సృష్టించాడు
### కాశీబుగ్గ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ చరిత్ర
### తొక్కిసలాట వెనుక భక్తుడి హృదయ గాథ

శ్రీకాకుళం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 1

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటన బాధాకరం. అయితే ఈ ఆలయం వెనుక దాగి ఉన్న ఒక భక్తుడి అద్భుతమైన జీవిత కథ ఇప్పుడు ఎంతోమంది హృదయాలను కదిలిస్తోంది. ఆయనే హరిముకుంద పండా. తిరుమల శ్రీవారి దర్శనం దక్కని నిరాశను తన ధైర్యంగా మార్చుకుని ఏకంగా ఆ దివ్యక్షేత్రాన్నే తన సొంత ఊరిలో సృష్టించారు.

కొబ్బరి తోటల్లో గోవింద నామం...

హరిముకుంద పండా శ్రీకాకుళం జిల్లా పలాస–కాశీబుగ్గ జంటపట్టణాల్లోని పండా కుటుంబంలో జన్మించారు. వారి కుటుంబానికి వంద ఎకరాల కొబ్బరి తోటలు ఉండేవి. బాల్యం నుంచే ఆయనకు శ్రీవెంకటేశ్వరస్వామిపై అపారమైన భక్తి. నిత్యం గోవింద నామస్మరణలో మునిగి ఉండేవారు. చదువు పూర్తయినా... కుటుంబ వ్యాపార బాధ్యతలు చేపట్టినా... ఆయన మనసు మాత్రం ఎల్లప్పుడూ స్వామివారి సేవలోనే ఉండేది. స్థానికంగా భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవలో నిమగ్నమయ్యారు. స్థానిక ఆలయాల అభివృద్ధికి కూడా దానాలు చేశారు. ఈ నిష్కల్మష భక్తే ఆయన జీవితాన్ని ఒక మహా నిర్ణయం వైపు నడిపించింది.

తిరుపతిలో ఎదురైన అవమానం

పదమూడేళ్ల క్రితం... 80 ఏళ్ల వయసులో హరిముకుంద పండా జీవితంలో ఒక్కసారైనా ఆనందనిలయంలోని శ్రీవారిని కళ్లారా చూడాలనే ఆకాంక్షతో తిరుమల యాత్రకు బయలుదేరారు. ఎంతో భక్తితో గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడ్డారు. వృద్ధాప్యం, అనారోగ్యం గురించి భద్రతా సిబ్బందికి చెప్పినా వారు కనీసం పట్టించుకోలేదు. దర్శనం దక్కకుండా బలవంతంగా పక్కకు తోసి వెనక్కు పంపేశారు. ఈ అనుభవం హరిముకుంద మనసులో తీరని నిరాశను, బాధను నింపింది. స్వామివారిని చూడలేకపోయాననే బాధతో ఇంటికి చేరుకున్నారు.

తల్లి మాట... కదలించిన ధైర్యం

నిరాశతో ఇంటికి వచ్చిన కొడుకు బాధను చూసి ఆయన




తల్లి ఓ మాట అన్నారు. 'నాయనా... నీకు దర్శనం దక్కలేదంటే నువ్వే స్వామివారికి ఒక ఇల్లు కట్టు' అని చెప్పారు. ఆ ఒక్క మాట హరిముకుంద మనసులో జ్ఞానదీపంలా వెలిగింది. తిరుమలలో తాను పడిన నిరాశను... భక్తుల కోసం ఓ మహా నిర్మాణానికి పునాదిగా మార్చారు. తమ వంద ఎకరాల కొబ్బరి తోటల్లోని 12 ఎకరాల 40 సెంట్ల విస్తీర్ణంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేపట్టారు.

కాశీబుగ్గలో తిరుమల ఆవిష్కరణ

తిరుమల ఆనందనిలయాన్ని ఆదర్శంగా తీసుకుని ఈ దివ్యక్షేత్రాన్ని అయిదేళ్లలో పూర్తి చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. నవగ్రహాలతో పాటు సకల దేవతా మూర్తులు ఇక్కడ కొలువై ఈ ఆలయం తిరుమలకు ఏమాత్రం తీసిపోని రీతిలో రూపుదిద్దుకుంది. తాను క్యూలైన్‌లో వేచి ఉండి బాధపడ్డాడు కాబట్టి ఇక్కడి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం దక్కేలా ఏర్పాట్లు చేశారు. పండగలు, ప్రత్యేక దినాల్లో భక్తులు సముద్రంలా తరలివచ్చే ఈ ఆలయం... హరిముకుంద పండా భక్తికి, ధైర్యానికి చిరస్థాయి స్మారకంగా నిలిచింది. తన వ్యక్తిగత బాధను వేలాది మందికి ఉపయోగపడే ఒక దివ్యక్షేత్రంగా మలచిన ఆయన చరిత్ర ప్రతి భక్తుడికీ ఒక ఆశాకిరణం.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బజరంగ్ సేన ప్రతినిధులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 01**

శుక్రవారం నాడు బజరంగ్ సేన హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ నరేష్ రాజ్ అక్క (సోవ్) ఉదయశ్రీ వివాహ వేడుకకు బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, సేనకు చెందిన ఇతర గౌరవనీయ సభ్యులతో కలిసి హాజరయ్యారు. చి. సంజయ్ తో వివాహ వేడుకకు బజరంగ్ సేన సభ్యులు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. కొత్తగా పెళ్లైన జంటకు సంతోషకరమైన మరియు సంపన్నమైన వైవాహిక జీవితం కోసం బజరంగ్ సేన సభ్యులు తమ శుభాకాంక్షలు, ఆశీర్వాదాలను తెలియజేశారు.

## బి జె పి పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో పాల్గొన్న రాజేశ్వరరావు దేశ్ పాండే






**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎర్రగడ్డ శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే

## 2 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఎస్ ఐ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

లక్నోలో ఓ ఎస్ ఐ రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏ సి బి కి చిక్కాడు తనను గ్యాంగ్ రేప్ కేసులో ఇరికించారని, హెల్ప్ చేయాలని ప్రతీక్ అనే వ్యక్తి ఎస్ ఐ ధనంజయ్ ని కోరాడు. అందుకు రూ.2 లక్షలు తీసుకుంటూ దొరికిపోయాడు ఆ డబ్బులను నేరుగా తాకకుండా కవర్లో పెట్టాలని ఎస్ ఐ.కోరాదు లంచం తీసుకుంటూ ఎస్ ఐ ఎంతో సంతోషపడుతున్నాడు చూడండి మంది సొమ్ము లంచం రూపం లో తీసుకుంటూ ఎంతో హ్యాపీ గా వున్న ఎస్ ఐ. మొహం చూడండి ఎలా వెలిగిపోతోందో ఈ ఎస్ ఐకి మనుషుల మీద చాలా నమ్మకం ఉన్నట్టు వుంది. అందుకే లంచం డబ్బులు లెక్క పెట్టలేదు. అదే రాజకీయ నాయకులు అయితే తమ దగ్గర వున్న బ్రోకర్ గాళ్ళు తెచ్చిన డబ్బులను మూడు సార్లు లెక్కపెట్టే వారు.

## వివాహమహొత్సవానికి హాజరైన-కుంజాకుసుమాంజ సూర్య

**నూతన వధువు-వరులను ఆశీర్వదించిన దంపతులు**



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 1**

రోజు తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-అశ్విన్ రాథోడ్ వివాహం హన్మకొండలో జరుగుగా,ఇట్టి కార్యక్రమానికి మంత్రి-సీతక్క కుమారులు-కోడలు,రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి/కుంజా.కుసుమాంజలి-సూర్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూత్ జిల్లా అధ్యక్షులు-ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,జిల్లా యూత్ కార్యదర్శి-నేపాల్ రావు,యూత్ జిల్లా కోశాధికారి-ఆకుతోట.అన్వేష్,యూత్ ములుగు మండల అధ్యక్షులు-కుక్కల.నాగరాజు,వెంకటాపూర్ (రామప్ప)యూత్ మండల అధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్,,యూత్ వర్కింగ్ ప్రెసడెంట్-బండి.మధు, కొత్తగూడ మండల యూత్ కాంగ్రెస్ కో -ఆర్డినేటర్ కందుల సంధీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## కాశిబుగ్గ ఆలయంలో తొక్కిసలాట.. తొమ్మిదిమంది మృతి



**శ్రీకాకుళం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 1**

శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. కాశిబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో తొమ్మిది మంది భక్తులు మృతి చెందగా.. పలువురు గాయపడినట్లు సమాచారం. కాగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఏకాదశి కావడంతో వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. రెయిలింగ్ ఊడటంతో భక్తులు కింద పడ్డారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భిక్షాటన నిషేధ చట్టంలో కీలక




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

మార్పులు చేసింది. 'లెప్పర్', 'ల్యూనాటిక్' వంటి అభ్యంతరకర పదాలను తొలగించి, వాటి స్థానంలో 'కుష్టు వ్యాధి సోకిన వ్యక్తి', 'మానసిక వ్యాధిగ్రస్థుడు' అని చేర్చింది. ఈ మార్పులు గౌరవప్రదమైన భాషను ప్రోత్సహిస్తాయి. మరోవైపు, రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం- 2025'ను అధికారికంగా ప్రచురించింది. ఈ చట్టం ద్వారా నిరుపేదలకు పునరావాసం కల్పించి, గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్

**నిజాంపేట నివాస్ న్యూస్**

నవంబర్ 1 ఏర్పాటుచేసిన ఉచిత హెల్త్ క్యాంప్ లో ఈరోజు మన ఎం.ఎల్.ఎ. యంగ్ డైనమిక్ లీడర్ రోహిత్ అన్న పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ పెద్దన్న మైనంపల్లి హనుమంతన్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ కలిసి కేక్ కట్ చేసి పలువురికి ఉచితంగా టాబ్లెట్స్ పంపిణీ చేశారు తదనంతరం టీ షర్ట్ ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజాంపేట మండలం మరియు రామయంపేట మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## యాచకురాలి దగ్గర నోట్ల కట్టలు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 1**

కర్ణాటకలోని మంగళూరులో మానసిక అనారోగ్యంతో ఉన్న ఓ యాచకురాలు 13 ఏళ్లుగా చెత్త కుప్పల దగ్గర నివసిస్తోంది. ఆమెను సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు స్థానికులు ప్రయత్నించగా చెత్తలో ఉన్న సంచులను గట్టిగా పట్టుకుంది. అనుమానంతో వాటిని తెరిచి చూస్తే భారీగా నోట్లు, నాణేలు కనిపించాయి.

వాటిని లెక్కిస్తే లక్ష కంటే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో యాచకురాలిని అనాథ శరణాలయానికి తరలించారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్విన్ రాథోడ్ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్వర్ణ రాజేశ్వరరావు, సిరిసిల్ల రాజయ్య, ఎర్రబెల్లి ప్రదీప్ రావు,





**హనుమకొండ జిల్లా నవంబర్ 1 న్యూస్**

హనుమకొండ జిల్లా తులసి గార్డెన్ లో ఈరోజు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్విన్ రాథోడ్ వివాహానికి హాజరైన ముఖ్య నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్వర్ణ రాజేశ్వరరావు, సిరిసిల్ల రాజయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మదన్ నాయక్, మాజీ జెడ్పిటిసి సత్యవతి బిక్షపతి నాయక్, బిల్డర్ రవీందర్ నాయక్, రాజేష్ నాయక్, లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, గుగులోతు డాక్టర్ రాజు నాయక్, లోక నాయక్ వినోద్, రవినాథ్, భూక్య శ్రావణ్ కుమార్, ప్రొఫెసర్, బాబురావు నాయక్, మొదలైన కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థి సంఘాలు కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నుండి వచ్చిన ముఖ్య నాయకులు బంధుమిత్రులు మొదలైన వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## భూక్య పద్మ మల్ సూర్య కుమార్తె హిమబిందు అల్లుడు తేజావత్ బిక్ష ఎంగేజ్ మెంట్ కు హాజరైన వరంగల్ ఎంపీ కడియం కావ్య లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్

హనుమకొండ జిల్లా నవంబర్ 1

హనుమకొండ జిల్లా సుబేదారి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో ఈరోజు భూక్య పద్మ మల్ సూర్య టీచర్ కుమార్తె హిమబిందు అల్లుడు తేజావత్ బిక్ష ఎంగేజ్ మెంట్ కు హాజరైన వరంగల్ ఎంపీ కడియం కావ్య , మరియు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, ఎంగేజ్మెంట్ కు హాజరై హిమబిందు బిక్ష లను అక్షంతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ కడియం కావ్య, మరియు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, గిరిమోజి నాయక్, పోరిక రవినాథ్, లావణ్య చరణ్ సింగ్, శిరీష రాందాస్, కైకాబాయి, దీపిక రాజేష్, లక్కీ, రాధిక బాలు నాయక్, మోహన్ నాయక్, మరియు బంధుమిత్రులు ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది



## పొట్టి శ్రీరాములు సంకల్ప బలం గొప్పది

**నివాస్ న్యూస్ ప్రతినిధి** పెనుమంట్ర ఆంధ్రుల కోసం ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు సంకల్ప బలం గొప్పదని మానవత సంస్థ జిల్లా కమిటీ ప్రతినిధి, విశ్రాంత అధ్యాపకులు కొత్త సత్యనారాయణ మూర్తి అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మార్టేరు సెంటర్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్త సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరామలు త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం అన్నారు. మానవత మండల అధ్యక్షులు శీరం విశ్వనాధం, ఆత్మీయ సహకార కమిటీ ఛైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి(సిఎస్ఆర్), పూర్వ అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి, పడాల రామచంద్రారెడ్డి, పలువురు మానవత సభ్యులు పాల్గొన్నారు.

గణపవరం : గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన శనివారం పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కిలారి రవిబాబు, వెల్లంకి నరేష్, కోశాధికారి కెఎస్ఎస్.మూర్తి, కె.వినాయక, ఎంఎల్ఎస్ఎస్.నారాయణ, పి.నాగకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుగొండ : అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండ వేసి సర్పంచి నక్కా శ్యామల సోనీ శాస్త్రి నివాళి అర్పించారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన సేవల గురించి వివరించారు.